ప్రజాశక్తి

బుధవారం 01 అక్టోబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఇంద్రకీలాద్రి కిటకిట

వార్త 8లో



సిద్ధమవుతున్న హంసవాహనం

వరద ఉధృతి

- ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 6,69,188 క్యూసెక్కులు
- ఇంకా ముంపులోనే పంటలు
- తెప్పోత్సవం లేనట్లే..!

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, తోట్లవల్లూరు, అవనిగడ్డ, మోపిదేవి : ఎగువన కృష్ణా నది పరీవాహక ప్రాంత రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో పులిచింతల నీటి ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం పెరిగింది. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 6 లక్షల 69 వేల 188 క్యూసెక్కులుగా ఉంది. మొన్నటిదాకా బ్యారేజికి మూడు నుంచి నాలుగు లక్షల క్యూసెక్కులు కొనసాగిన వరద ఉధతి ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం ఎగువ నుంచి వస్తున్న వరదకుతోడు (మిగతా 2లో)

వార్త 8లో

ఉత్సన్లో 'కాంతార-2' సందడి

బాలికపై బాబాయ్ అత్యాచారం

వార్త మెయిన్‌లో

నేటి అలంకరణ

శ్రీ మహిషాసురమర్దినీ దేవి

వరద ఉధృతి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోని ఖమ్మం జిల్లాతోపాటు బ్యారేజీకి ఎగువన ఎన్టీఆర్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లి కష్ణ నదిలో కలుస్తున్నాయి. దీంతో ప్రకాశం బ్యారేజికి భారీగా వరద ఉధతి పెరిగింది. ఎగువ నుంచి వస్తున్న 6.62 లక్షల క్యూసెక్కులు వరదను బ్యారేజి గేట్లను పూర్తిస్థాయిలో పైకి ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజీకి 7 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. కష్ణా నదికి వరద తగ్గేవరకు లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ వెల్లడించారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో విజయవాడ నది ఘాట్ల వద్ద రెండంచెల బారికేడ్లు ఏర్పాటు చేసి సందర్శకులకు భద్రత కల్పించాలని ఆయన సూచించారు. మరోవైపు వరద ఉధృతి నేపథ్యంలో దసరా ఉత్సవాల్లో చివరి రోజున నిర్వహించే తెప్పోత్సవానికి ఆటంకం ఏర్పడింది. దుర్గా ఘాట్లో హంస వాహనాన్ని సిద్ధం చేస్తున్నా వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నందున తెప్పోత్సవం నిర్వహించే పరిస్థితి కనిపించడంలేదు.

వరదతో దివిసీమ బెంబేలు

కృష్ణా నది వరద ఉధృతితో కృష్ణాజిల్లా దివిసీమలోని నదీ పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే మెట్ట భూముల్లోని పంటలు వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయి. అవనిగడ్డ మండలం పాత ఎడ్లలంక గ్రామంలో కృష్ణా వరదకు పరీవాహన ప్రాంతం కోతకు గురవుతోంది. పులిగడ్డ అక్విడెక్ట్ వద్ద 19.6 అడుగుల మేర వరద ప్రవాహం కొనసాగుతోంది. పల్లెపాలెం రేగులంక గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో పులిగడ్డ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. మోపిదేవి మండలం బొబ్బర్లంకలో అరటి, పసుపు, బంతి తోటలు ముంపునకు గురయ్యాయి. కె.కొత్తపాలెం ఎస్‌సి కాలనీలో రేవు అంచున ఉన్న ఇళ్లు నీట మునిగాయి. తోట్లవల్లూరు, వల్లూరుపాలెం ముంపు ప్రాంతాల్లో మంగళవారం రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు కె.శివనాగేంద్రం, పంచకర్ల రంగారావు తదితరులు పర్యటించారు.

స్వల్పంగానే పంటల బీమా

ఖరీఫ్ సీజన్లో ప్రీమియం తీసుకున్న రైతులు 44,034 మందే

గత సీజన్లో 1. 42 లక్షల మంది

మూడేళ్లగా అందని పరిహారం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పంటల బీమా ప్రీమియం చెల్లించిన రైతులకు సంబంధించిన క్లయిముల పరిష్కారంలో ప్రయివేటు బీమా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కృష్ణాజిల్లాలో మూడేళ్లుగా పంటల బీమా క్లయిమ్‌లు పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో ఈఖరీఫ్ సీజన్లో పంటల బీమా చెల్లింపుపై రైతులు ఆసక్తి చూపలేదు. నామమాత్రగానే బీమా ప్రీమియం చెల్లించారు. 2024-25 ఖరీఫ్ సీజన్ వరకు పిఎంఎఫ్‌బివైలో రైతుల బీమా ప్రీమియం వాటాను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది. కృష్ణాజిల్లాలో వరి, పసుపు పంటలకు లక్షా 42 వేల 409 మంది రైతులు సాధారణంగా ఖరీఫ్ సీజన్లో పంటల బీమా కలిగి ఉండేవారు. 2025-26 సీజన్‌లో ప్రీమియంలో రైతుల వాటా చెల్లింపును ప్రభుత్వం నిలిపివేసింది. పంట రుణం తీసుకున్న రైతులను బ్యాంకర్లు ప్రీమియం వాటా వరికి ఎకరాకు రూ.830, పసుపుకు రూ.1100 రైతు వాటాగా చెల్లించాల్సిందిగా కోరుతున్నారు. 13,951 హెక్టార్ల వరి, 384 హెక్టార్ల పసుపు పంటలకు స్వల్పంగా 44,033 మంది రైతులు మాత్రమే గడువు ముగిసే సమయానికి బీమా ప్రీమియం చెల్లించారు. గతంతో పోల్చుకుంటే జిల్లాలో 98,376 మంది రైతులు పంటల బీమాకు దూరమయ్యారు.

ప్రయివేటు సంస్థలపై సడలిన నమ్మకం

పిఎంఎఫ్‌బివై ప్రీమియం చెల్లించిన రైతులకు వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా క్లయిములు చెల్లించాలి. గత మూడేళ్లుగా ఆయా సంస్థలు క్లయిముల చెల్లింపును నిర్లక్ష్యం చేశాయి. ఏదో ఒక సాకులు చెప్పి క్లయిముల్లో కోత పెట్టాయి. బీమా ప్రీమియం ప్రయివేటు కంపెనీలకు లాభం తప్ప తమకు ఉపయోగం ఉండటం లేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ సీజన్‌లో బీమా ప్రీమియం తీసుకునేందుకు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది.

పోలీసు అధికారులను, సిబ్బందిని సత్కరిస్తున్న డిసిపి ఉదయరాణి

పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి డిప్యూటీ పోలీసు కమిషనర్ ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి ఆత్మీయ వీడ్కోలు పలికారు. నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరువూరు ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, సిఎస్‌బి ఎస్ఐ ఎస్.జయరాం, విజయవాడ టూటౌన్, గవర్నరుపేట హోంగార్డులు ఎస్.ఆంజనేయులు, డి.శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII TH ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
OS 630/2018

Between
M. Appala Naidu **...Petitioner/Plf.**
And
M.Srinu & Others
....Respondents/Defendents

NOTICE

R 7: Mokara Somi Naidu
S/o. Late Rajanna, D.No.19-14/1-169, Old Raja Rajeswari Peta, Vijayawada, Krishna Dt.
R 8 : Mokara Sankara Rao
S/o. Somi Naidu - Rest do -

పై నెంబరు OS 630/2018 నందు రెస్పాండెంట్లు నెం. 7 & 8 అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిననూ మీకు అందని/చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే.28-10-2025దీకి** వాయిదా అయి ఉన్నది. కావున **తే. 28-10-2025 ఉ.10:30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసుకు మీ పరోక్షమందు తీర్మానించడమగును.

(By Court Order)
A.V.SOMESWARA RAO
Advocate, Visakhapatnam,
Cell: 9395553336
Visakhapatnam
Date:29-09-2025

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీ మైసూర్ వేణుగోపాల్ శ్రీ రామానాయుడు, తండ్రి : వేణుగోపాల నాయుడు, ఫ్లాట్ నెం. ఎఫ్4, డోర్ నెం. 3-5-87/0, సిబిఆర్ నిలయం, ప్రియాంక అపార్ట్‌మెంట్స్ ప్రక్కన, వివేకానంద నగర్ కాలనీ, హైదరాబాద్ - 500072. **2) శ్రీ మైసూర్ వేణుగోపాల్ శ్రీ రామానాయుడు,** తండ్రి : వేణుగోపాల నాయుడు, హెచ్.నెం. 58-5-27, దానయ్య వీధి, పటమట, విజయవాడ - 520010. **3) శ్రీ బి. క్రాంతి కుమార్,** తండ్రి : బాల స్వామి, డోర్ నెం. 40-23-11, చర్చి లైన్ దగ్గర, విజయవాడ - 520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ మైసూర్ వేణుగోపాల్ శ్రీరామానాయుడు కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 11-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించ బడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనేహక్కు ఉంది)

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఏ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట, ఆర్.ఎస్.నెం. 190/10, పాత అసిస్ట్ నెం. 31600/584, అసిస్ట్ నెం. 248575, డి.నెం. 74-7-21/1 వద్ద మొత్తం 807.55 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 26.47 చ॥గ॥ల ఆస్తి. హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు మరియు గొల్ల నారాయణరావు గారి ఆస్తి, దక్షిణం : గొల్ల నారాయణరావు గారి ఆస్తి, పడమర : కోనేరు వెంకట రత్నం తదితరుల ఆస్తి, ఉత్తరం : ఇతరుల ఆస్తి.

షెడ్యూల్ -బి : విజయవాడ పైన తెలిపిన షెడ్యూల్-ఏ ఆస్తి నందు నిర్మించిన 'సీతారామ టవర్స్' నందు ప్లింత్ ఏరియా 1078 చ॥అ॥లు కామన్ ఏరియా మరియు బాల్కనీ మరియు 80 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 6కి చెందిన నివాస ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని కామన్ సౌకర్యాలు వాటర్, డ్రైనేజి, పాసేజ్ మరియు మెట్లుతో సహా. హద్దులు : తూర్పు : ఖాళీ స్థలము, దక్షిణం : లిఫ్ట్ & ఖాళీ స్థలము, పడమర : కారిడార్ & ఖాళీ స్థలము, ఉత్తరం : ఖాళీ స్థలము.

తేది : 12-09-2025
ప్రదేశం : విజయవాడ
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహా రాజశ్రీ విజయవాడ 4వ అదనపు సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
OS.No. 384/2020

Between
కొలిపాకుల బాల వెంకట జగదీష్ .... వాది
మరియు
గోటూరు రఘు రామారావు .... ప్రతివాది
TO
Goturu Raghu Rama Rao,
S/o.Narasinga Rao, R/o.
C/o. UCO BANK, Venkateswara puram Branch, Venkateswara Swamy Temple Street, Labbipet, VIJAYAWADA-520 010.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమన్లు నిమిత్తం ది.07-10-2025 వ తేదీన వాయిదా వుండి వున్నది. కనుక ఆ రోజున ఉదయం గం.10-30 ని॥ లకు మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనగలరు . లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుములముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ. 07-10-2025

ఇట్లు
డి.పి.రామకృష్ణ,
వాదుల తరపు న్యాయవాది

మహారాజశ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్నం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎ.ఎస్ నెం. 99/2023

బిట్వీన్:
మొహమ్మద్ టేకి మస్తాన్ .....అప్పిలెంట్
మరియు
1. మొహమ్మద్ మగ్బుల్
2. మొహమ్మద్ కరిముల్లా ...... రెస్పాండెంట్స్

అడ్రస్సు:
మొహమ్మద్ కరిముల్లా, తండ్రి: (లేటు) ఎండి. హసన్ అహ్మద్ @ దాదాసాహెబ్ డోర్.నెం. 4-93, రాజుపేట, మచిలీపట్నం.

పై నెం.ఎ.ఎస్.నెం.99/2023లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 17-10-2025న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥ లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించుబడునని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 17-10-2025

ఇట్లు
శ్రీ వై.వి.నాగభూషణరావు
బి.కరుణ
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
మచిలీపట్నం. సెల్ : 9866635657

పదవ తరగతి మార్కుల జాబితా పోయినది

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం కూడేరు గ్రామము కొణతం వెంకటేశ్వరరావు కుమారుడు కొణతం శివ సుబ్రహ్మణ్యం అను నా యొక్క ఒరిజినల్ పదవ తరగతి మార్కుల జాబితా పోయినది. సుమారు నెల రోజుల క్రితం మా ఊరు కూడేరు నుండి మంటాడ టు వీలర్ మోటారు వాహనముపై వెళ్ళుచుండగా సర్టిఫికెట్ ఉన్న కవరు మార్గమధ్యములో జారి పడిపోయినది. మంటాడ నుండి కూడేరు మార్గమధ్యంలో ఎంత వేదికనను, విచారించిన ను పదవ తరగతి ఒరిజినల్ మార్కుల జాబితా దొరకలేదు. ఎవరికైనాను దొరికిన యెడల ఈ దిగువ నంబరుకు సమాచారము తెలుపగలరు.

కొణతం శివ సుబ్రహ్మణ్యం
సెల్ నెం.9000317197

మహా రాజశ్రీ విజయవాడ 4వ అదనపు సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.NO.140/2020 IN OS.No. 384 /2020

Between
కొలిపాకుల బాల వెంకట జగదీష్ ... పిటీషనర్ /వాది
మరియు
గోటూరు రఘు రామారావు ... రెస్పాండెంట్/ప్రతివాది
To,
Goturu Raghu Rama Rao,
S/o.Narasinga Rao, R/o.
C/o. UCO BANK, Venkateswarapuram Branch, Venkateswara Swamy Temple Street, Labbipet, VIJAYAWADA-520 010.

పై నెంబరు పిటిషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు నోటిసు నిమిత్తం ది.07-10-2025 వ తేదీన వాయిదా వుండి వున్నది. కనుక ఆ రోజున ఉదయం గం.10-30 ని" లకు మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములముగా తెలిజేయడమైనది .

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ. 07-10-2025

ఇట్లు
డి.పి.రామకృష్ణ,
వాదుల తరపు న్యాయవాది

మహారాజశ్రీ మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E. P. 16 /2025 in O. S. 54 /2023

Between:
అంకెం అమలేశ్వరరావు ... D. Hr
AND
మురాల అశోక్ కుమార్ .... J. Dr
TO., J.Dr:- మురాల అశోక్ కుమార్,
S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం.15/551-5,
ప్లాట్ నెం.38, శ్రీనివాసనగర్, జల్దువారితోట,
మాచవరం, మచిలీపట్నం,కృష్ణా జిల్లా. (A.P)

పై అడ్రస్సు గల J.Dr కు CPC Order 21Rule 54 ప్రకారం నోటీసు నిమిత్తం ది 17.10.2025 వ తేదీ కి వాయిదా అయివున్నది. కావున పై అడ్రస్సు గల J.Dr స్వయముగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ ది. 17.10.2025వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు పైకోర్టు వారియెదుట హాజరు అయి అభ్యంత రములు తెలియ జేసుకొనవలయును లేని యెడల మీపరోక్షమందు తదుపరి గ్రంధములు జరుపబడునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

మచిలీపట్నం. **డి.పోతురాజు**
ది.29.09.2025 **D.Hr. తరపున అడ్వకేటు.**

మహారాజశ్రీ విజయవాడ 3వ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 763/2023

Between :
State Bank of India, Madhura Nagar Branch, Rep. by its Branch Manager, Madhura Nagar, Vijayawada-520011
.... Plaintiff
And
Padarla Madhava Rao, S/o Nageswara Rao, R/o. D.No. 21-13-103, Netaji Road, Madhura Nagar, Vijayawada- 520011.
..... Defendant

పై నెంబరు దావా మీపై వాది బ్యాంకువారు రూ. 1,49,207-00 మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 24-10-2025వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలు తెలుపు కోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
డా॥ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
కడియాల బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం
విజయవాడ. **విజయవాడ - 520010.**
ది.29-9-2025 సెల్ నెం. **9440320435**

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) మచిలీపట్నం వారి లో
I.A.No 86/2024 in O.S.No 8/2022

Between
1. పరసా అంజనావతి
2. పరసా ప్రసాద్ బాబు ...పిటిషనర్లు / ప్రతివాదులు
And
1.ఓలేటి @ పరసా వీర వాణి
......రెస్పాండెంట్ /వాది.
2. కూనపరెడ్డి కనక దుర్గ
3. పరసా నీలకంఠేశ్వరరావు @ దాసరి నీలకంఠేశ్వర రావు (ప్రపోజడ్ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు)
To
3. కూనపరెడ్డి కనక దుర్గ, c/o వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 50 సంవత్సరాలు, డోరు నెంబరు 6-171, వసంత్ నగర్, కాల్వకట్ట, తాడిగడప, విజయవాడ, కృష్ణా జిల్లా
4. పరసా నీలకంఠేశ్వరరావు @ దాసరి నీలకంఠేశ్వరరావు, S/o కృష్ణ, హిందూ,వయస్సు 48 సం॥లు ముస్తాఖాన్‌పేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.. (ప్రపోజడ్ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు)

పై నంబరు దావాలో మిమ్ములను 3,4 ప్రతివాదులుగా చేర్చుమని పిటిషనర్లు I.A.No 86/2024 పిటిషను దాఖలు చేయగా ప్రపోజడ్ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేసినందున శ్రీయుత కోర్టువారు మీకు నోటీసును ది 10-10-2025 వ తేదీకి వాయిదా వేసి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చి యున్నారు కావున మీరు ది 10-10-2025 తేదీ ఉదయం 10-30 లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకో వలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 10-10-2025.

ఇట్టు
(కుర్మా సాయి సుదర్శన్)
న్యాయవాది.

తీర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు : మంత్రి కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గిలకలదిండి, బందరుకోట వంటి తీర ప్రాంతాలను దశలవారీగా అభివద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం 21వ డివిజన్ బందరుకోటలో శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.30 లక్షల విలువైన మూడు సీసీ రోడ్ల పనులు, 20వ డివిజన్ గిలకలదిండిలో రూ.10 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బందరుకోటలో దాదాపు రూ.30 లక్షల వ్యయంతో వివిధ అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీ కోదండ రామస్వామి, హనుమాన్ టెంపుల్ కు వెళ్లే దారికి సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, దీని ద్వారా వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండటంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానున్న నేపథ్యంలో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, రహదారుల విస్తరణకు కార్యాచరణ రూపొందించామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు గిలకలదిండిలో 2014-19 కాలంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించామని, అయితే సంబంధిత పనులు మొత్తం పూర్తయినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉండిపోయిందన్నారు. గత నెలలో వాటర్ ట్యాంక్ కు దాదాపు రూ.20 లక్షలు వెచ్చించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు పుష్కలంగా నీటిని అందిస్తున్నామన్నారు. తీర ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దశలవారీగా అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ లంకె నారాయణ ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపి రాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, బందరుకోట, గిలకలదిండి ఇన్చార్జిలు బచ్చు అనీల్, రమేష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ లోగిసెట్టి వెంకట స్వామి, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు పాల్గొన్నారు.

రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి రవీంద్ర

జ్వరాలపై సర్వే

ప్రజాశక్తి-మొవ్వ

మండలంలోని కూచిపూడిలో వైద్యారోగ్య శాఖ సిబ్బంది జ్వరాల సర్వే మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ఎబిట్ అనే దోమల మందు పిచికారి చేయించడం జరిగింది మరియు దోమలు నివారణకు బ్లీచింగ్ పౌడర్ పంచాయతీ సిబ్బందితో చల్లించారు. ఈ సర్వేలో మొవ్వ హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, ఏఎన్ఎం జి.సమిత పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానాల పునర్నిర్మాణ పనులకు మంగళవారం వల్లభనేని శివశంకర వరప్రసాద్ కుమారుడు హరీష్ రూ.20 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, నెహ్రూ పశువుల సంత కమిటీ కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, సభ్యులు పోలవరపు వెంకట్రావు, చాపరాల సుధాకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగెళ్ల నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: కృష్ణానది పరీవాహక ప్రాంతంలో వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతుల సంఘాల నాయకులు మంగళవారం తోట్లవల్లూరు, వల్లూరుపాలెం ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. వరద నీటిలో పూర్తిగా మునిగిపోయిన పంటలను పరిశీలించారు. పసుపు, కంద, మినుము, అరటి, చెరకు, కూరగాయ పంటలు, పూల తోటలు దెబ్బతిన్నాయని, ఇప్పటికే ఎకరానికి రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి రైతులు పంటలు సాగు చేశారని అన్నారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం వచ్చిన వరదలతో సన్న, చిన్న కారు రైతులు, కౌలు రైతులు పూర్తిగా దెబ్బతిన్నారని, ప్రభుత్వం వెంటనే ఎన్యూమరేషన్ చేసి, నష్టపరిహారం అంచనా వేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రాప్ నమోదు నేటితో ముగుస్తుందని ప్రభుత్వం ప్రకటించింది కానీ ఇంకా 30 శాతం వరకు ఈ క్రాప్ నమోదు కాలేదన్నారు. ఈక్రాప్ నమోదుతో సంబంధం లేకుండా సర్వే నెంబర్ ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.శివనాగేంద్రం, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, నాయకులు కె.కొండల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం తోట్లవల్లూరు మండల అధ్యక్షుడు ఏసోబు, రైతు సంఘం సీనియర్ నాయకులు అన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: పోరంకి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మందికి 46 లక్షల 84వేల 831 రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులను ఎంఎల్ఎ బోడే ప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలో 976 మందికి 8 కోట్ల 66 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-మోపిదేవి: సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని పిఎసిఎస్ ఛైర్మన్ బళ్లా సీతారాం ప్రసాద్ కోరారు. మంగళవారం మోపిదేవి మండలం నాగాయతిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీలో వ్యవసాయ రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 139 మంది సభ్యులకు రూ.2,13,342 వడ్డీ రాయితీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ ఛైర్మన్ సీతా రాంప్రసాద్ మాట్లాడుతూ మోపిదేవి లంక, నాగాయతిప్ప, పోచిగాని లంక, గ్రామాలలోని రుణాలు కావలసిన రైతులు తమ పాసుబుక్ ను తీసుకొచ్చి వ్యవసాయ రుణాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ మెన్ కమిటీ సభ్యులు గరికిపాటి రాఘవయ్య, రేపల్లెమునేశ్వరరావు ఏఎంసీ డైరెక్టర్ పుప్పాల యేసు, ఇన్చార్జి సీఈవో యేసయ్య పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం మండలంలోని కానూరు పిఎసిఎస్‌లో మంగళవారం మహాజన సభ నిర్వహించారు. జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ లాభనష్టాలు, బకాయిలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గోపు ప్రతాప్, నరేష్‌కుమార్, డైరెక్టర్స్ దివి మహేష్, చెక్కా నాగరాజు, గోపు నగేష్ కుమార్, బొలిశెట్టి నాని, గణపాబత్తుల చూడామనిరావు పాల్గొన్నారు. **మోపిదేవి:** మోపిదేవి మండలం మెరకనపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ రైతులకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో రైతులకు సేవ చేస్తామన్నారు. కొంతకాలంగా నష్టాల్లో ఉన్న ఈ సంఘాన్ని రైతులందరి సహకారంతో లాభాల బాటలో నడిపించేందుకు కషి చేస్తామన్నారు. సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యులు కర్రా వెంకటేశ్వరరావు, అంబటి లక్ష్మి, సొసైటీ సీఈఓ యన్నా శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు. **ఘంటసాల:** రైతుల సహకారంతో పీఏసీఎస్ జలధీశ్వర ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘమును అభివద్ధి చేసేందుకు కషి చేస్తానని ఛైర్ పర్సన్ బండి పరాత్పరరావు తెలిపారు. మంగళవారం సంఘ ఆవరణలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో ప్రస్తుతం 2 కోట్ల 27 లక్షల డిపాజిట్లు ఉన్నాయని, 8 కోట్ల 8 లక్షల రూపాయల లోన్లు ఇవ్వటం జరిగిందన్నారు. జడ్పి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వాటిని చెల్లించి సంఘాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిలకలపూడి రోడ్డులో నిరుపయోగంగా ఉన్న వేబ్రిడ్జిని వినియోగంలోకి తేవాలని రైతులు కోరారు. అనంతరం ఛైర్ పర్సన్ బండి పరాత్పరరావును చిలకలపూడి రైతులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దాసరి సీతారామాంజనేయ ప్రసాద్, రాజులపాటి వీరాచారి, శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, రైతులు అయినపూడి విజయ్ కుమార్, కాకుమాని రంగారావు, గొర్రెపాటి సురేష్, కార్యదర్శి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘంటసాలలో...



మచిలీపట్నం రూరల్‌లో...

మునిగిన వాణిజ్య పంటల పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి: వాణిజ్య పంటల వివరాలు నమోదు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని బొబ్బర్లంకలో మంగళవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పల్లపు ప్రాంతాల్లో ముంపునకు గురైన అరటి, పసుపు, బంతి తోటలను పరిశీలించారు. గ్రామ ప్రముఖులు దొప్పలపూడి జగదీష్, నాయకులు పంటల పరిస్థితి ఎమ్మెల్యేకు వివరించారు. రైతుల వద్ద నుంచి పంటల వివరాలు సేకరించి నివేదిక రూపొందించాలని ఉద్యానవన శాఖ అధికారి ఎన్.రమేష్ కు సూచించారు. అనంతరం కే.కొత్తపాలెం ఎస్సీ కాలనీలో రేవు అంచున నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. సహాయక చర్యలు పర్యవేక్షించారు. వరద మరోసారి ఏడు లక్షల క్యూసెక్కులకు పెరుగుతుందని గ్రామస్థులకు తెలిపారు. వరద సమాచారానికి అనుగుణంగా అధికారులు చేపట్టే సహాయక, పునరావాస చర్యలకు గ్రామస్థులు సహకరించాలని సూచించారు. గత ఏడాది వరకు ఐదు లక్షలు - 5.50 లక్షలు క్యూసెక్కులకే తమ ఇళ్ల ముందుకు వరద నీరు చేరేదని, కూటమి ప్రభుత్వంలో గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లను మెరకగా నిర్మించటంతో 6,80,000 క్యూసెక్కులు వరద వచ్చినా తమకు ఇబ్బంది రాలేదని ఎస్సీ కాలనీ ప్రజలు చెబుతూ ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, బొబ్బర్లంక గ్రామ ప్రముఖులు దొప్పలపూడి జగదీష్, పీఏసీఎస్ ఛైర్మన్ పూషడపు రత్నగోపాల్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు పాల్గొన్నారు.

దళితులకు రాజ్యాధికారమే లక్ష్యం

ప్రజాశక్తి-గుడివాడ: అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు అన్నారు. బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ గుడివాడలో పర్యటించి 81 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ మెమోరియల్ భవనంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ అంబేద్కర్ గుడివాడ ప్రాంతాన్ని 1944వ సంవత్సరంలో 54 ఎండ్ల బండ్లతో ఊరేగింపుగా సందర్శించి అలివేలాంబ బాలబాలికల హాస్టల్, భవనానికి శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. ఆయన ఆశయం దళితులు రాజ్యాధికారం సాధించడమేనన్నారు. ఆ దిశగా దళితులు ఐకమత్యంగా రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. తొలుత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో పంతగాని సురేష్, నీలం ప్రభాకర్, దారం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి బొడ్డు విల్సన్‌బాబు, బెజ్జం సువర్ణరాజు, దోనే కోటిబాబు, సాదే విజయ్ పాల్గొన్నారు.

నేడు పిండి వంటల పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: విజయదశమి సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలకు బుధవారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పిండి వంటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు మండలి వెంకట్ రామ్ తెలిపారు. ఈ మేరకు అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఈ పోటీలను ప్రారంభిస్తామని చెప్పారు. పోటీల్లో స్వీట్ హాట్ మాత్రమే వండాలని పోటీల్లో పాల్గొనేవారు తాము ఎంచుకున్న పిండి వంటకు తగిన ఇంగ్రి డేంట్స్ తామే తెచ్చుకోవాలని సూచించారు. పోటీల కోసం తాము టేబుల్స్ గ్యాస్ స్టౌవ్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు 9866228995 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే పోటీలకు అర్హులని తెలిపారు.

అరకొర కూలి... అర్ధాకలితో పని ...

- దోపిడీకి గురవుతున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-విజయవాడ : కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయం అంటూ నిత్యం వల్లె వేసే ప్రభుత్వం, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు...శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో గత పది రోజుల నుంచి రాత్రింబవళ్లు గొడ్డు చాకిరి చేయిస్తూ... కనీసంగా భోజనం కూడా ఏర్పాటు చేయకుండా శానిటేషన్ కార్మికులు, రోజువారీ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కాంట్రాక్టర్లు, అధికారుల తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంద్రకీలాద్రి ఆలయ దిగువ పరిసర ప్రాంతాలతో పాటు పిఎన్ బస్‌స్టేషన్, పద్మావతి ఘాట్, కృష్ణవేణి ఘాట్, భవానీ ఘాట్, కుమ్మరపాలెం సెంటర్, గద్దబొమ్మ సెంటర్, శనీశ్వరాలయం, వినాయకుడి గుడి తదితర ఏరియాలను (నాలుగు డివిజన్ల పరిధిలో) కవర్ చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు (16 రోజులు) శానిటేషన్ పని కోసం 1490 రోజువారీ కూలీలను కాంట్రాక్ట్ పద్ధతిన నగరపాలక సంస్థ ఏర్పాటు చేసింది. అయితే ఆచరణలో మాత్రం పూర్తి స్థాయిలో కూలీలను ఏర్పాటు చేయడంలో సదరు కాంట్రాక్టర్లు చేతులెత్తేసి, వెయ్యి మంది లోపు రోజు వారీ కూలీలను మాత్రమే తీసుకొచ్చి పనిలో పెట్టినట్లు తెలిసింది. వీరితో పాటు విఎంసికి చెందిన మరికొంత మంది శానిటేషన్ కార్మికులను కూడా ఈ శానిటేషన్ పని కోసం ఏర్పాటు చేసి, వీరందరితో విఎంసి అధికారుల పర్యవేక్షణలో పని చేయిస్తున్నారు. అయితే మినిమం వేజెస్ ప్రకారం... షిఫ్ట్‌కు (ఎనిమిది గంటలు) రూ.595 చొప్పున రోజు వారీ కూలీలకు కూలి రేటు విఎంసి నిర్ణయించి, దాని ప్రకారమే సదరు కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ నుంచి విఎంసి జమ చేస్తుంది. అయితే షిఫ్ట్‌కు రూ. 300 లోపు మాత్రమే సదరు కాంట్రాక్టర్లు కూలీలకు కూలి ఇస్తున్నట్లు తెలిసింది. ఒక్కొక్క కార్మికుడితో ఏకంగా రెండు షిఫ్ట్‌లు పని చేయించుకొని కేవలం ఐదారు వందలు మాత్రమే కూలి ఇస్తున్నట్లు సమాచారం. రెండు షిఫ్ట్‌ల పనికి రూ.1190 కూలి అయితే...సదరు కాంట్రాక్టర్ మాత్రం సగం డబ్బులు ఇచ్చి...మిగిలిన సగం డబ్బును కాజేస్తున్నట్లు తెలిసింది. విఎంసి నిబంధనల ప్రకారం ఒక్కొక్క కార్మికుడితో ఒక షిఫ్ట్ మాత్రమే పని చేయించాలి. కానీ సదరు కాంట్రాక్టర్లు అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే చర్చ నడుస్తుంది. కూలీలకు భోజనంతో పాటు వసతి ఏర్పాట్లు మొత్తం కూడా తామే చూస్తామని చెప్పి, తీరా ఇక్కడకు తీసుకొచ్చిన తరువాత సదరు కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదని కూలీలు మండిపడుతున్నారు. ఒళ్లు హూనం చేసుకొని రోజంతా పని చేస్తున్న కూలీలు..తీరా భోజనం కోసం కిలోమీటర్ల దూరాన నడిచి ...దేవాలయాల వద్దనో...లేక ఎవరో ఒకరు పెడితే ఆకలి తీర్చుకోవాల్సి వస్తోందని, వారు పెట్టిన అనంలో సగం బాక్సుల్లో దాచుకొని మరలా రాత్రికి తినాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు. వన్‌టౌన్ గాంధీజి మునిసిపల్ స్కూల్‌లో కూలీలకు విశ్రాంతి కోసం ఏర్పాటు చేయగా, వందలాదిమంది కార్మికులకు సరిపోయే రీతిలో వసతి లేదని కార్మికులు వివరిస్తున్నారు. పెద్ద సంఖ్యలోని కూలీలకు మరుగుదొడ్డి సదుపాయం లేక తీవ్ర అవస్థలు పడుతున్నట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాత్రికుల రద్దీలో పని ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనకు వసతి లేక మహిళా కూలీల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్, నగర కమిషనర్, ఇతర ఉన్నత స్థాయి అధికారులు రోజువారీ విజిట్ చేసే క్రమంలో కూలీల అవస్థలను, వారి శ్రమ దోపిడీని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు లేకపోలేదు. సిఎం దగ్గర నుంచి మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు దుర్గగుడి విజిట్‌కు వస్తున్నారే తప్పా...కాంట్రాక్టర్ల దోపిడీ, కూలీల అవస్థలు పట్టవా అంటూ కార్మికులు మండిపడుతున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టి నగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు మంగళవారం శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వైసిపి రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ప్రతినిత్యం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు దేవస్థానానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని, వారిని ఆలయ మర్యాదలతో సత్కరిస్తున్నామని వివరించారు. ఉత్సవాల ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్, తమ్మిన సూర్యకుమారి, తొత్తడి భరత్ కుమార్ పాల్గొన్నారు.

మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న పెందుర్తి దంపతులు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ: టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ దంపతులు మంగళవారం నగరాల సీతారామస్వామి, మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నగరాలు సామాజిక వర్గం ఓ గొప్ప రాజకీయ చైతన్యం కలిగివుందని, మరుపిళ్ళ చిట్టి, తమ్మిన పోతురాజు లాంటి ఎందరో మహానుభావులు ఈ సామాజిక వర్గానికి చెందినవారేనని గుర్తు చేశారు. నగరాలు తమ పూర్వీకులను ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా. సామాజికంగా బలపడి చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలని పెందుర్తి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

11న వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాల సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏర్పేడు శ్రీవ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 11న విజయవాడ నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించ నున్నట్లు శ్రీవ్యాసా శ్రమం ప్రతినిధి అసంగానందగిరి స్వామి తెలిపారు. ఈ ఉత్సవాలకు శ్రీవ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతులు పరిపూర్ణ నందగిరి స్వామీజీ విచ్చేసి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. ఆటోనగర్‌లోని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీవ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసంగానందగిరి స్వామి మాట్లాడుతూ అక్టోబరు 11న బెంజ్ సర్కిల్ సమీపంలోని ఎస్‌విఎస్ కల్యాణ మండపంలో జరిగే సమావేశానికి మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి, అక్కినేని హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ అక్కినేని మణి అతిధులుగా విచ్చేయనున్నారని వివరించారు. ఈ సమావేశంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి, జీ.మురళీ మోహన్, సుధాకర్, పాల్గొన్నారు..

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి- నందిగామ : మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నందిగామ నియోజకవర్గానికి చెందిన 55 మంది ఉపాధ్యాయులను నందిగామ లోని బాబు జగ్జీవన్‌రావు భవనంలో ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, పాల్గొన్నారు.

బిగ్ స్క్రీన్ టివిలపై ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అతిపెద్ద ఫెస్టివ్ క్యాంపెయిన్ 'సూపర్ బిగ్ సెలబ్రేషన్స్'ను ప్రకటించిందని సంస్థ ఇంచార్జి కె.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది విజన్ ఏఐ శక్తివంతమైన ప్రీమియం బిగ్ స్క్రీన్ టీవీలపై సాటిలేని డీల్‌లు, రివార్డులను అందిస్తుందన్నారు. అక్టోబర్ 31 వరకు అందుబాటులో ఉండే ఈ ఆఫర్లతో ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులు తమ వినోద అనుభవాన్ని అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ద్వితీయ శ్రేణి పురపాలక సంఘంగా నందిగామ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నగర పంచాయితీ ద్వితీయ శ్రేణి పురపాలక సంఘంగా ఉన్నతీకరణ పొందింది. పురపాలక శాఖ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఉన్న నందిగామ మున్సిపాలిటీ 20 వార్డులను 28 వార్డులుగా పునర్విభజన చేపట్టి రూపొందించిన ముసాయిదా ప్రతులను మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించారు. వార్డు పునర్విభజన ముసాయిదాపై ఏ విధమైన అభ్యంతరాలు, సూచనలు ఉంటే అక్టోబర్ 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నందిగామ పురపాలక సంఘ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని పురపాలక సంఘ కమిషనరు జి.లోవరాజు మంగళవారం తెలిపారు.

డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎస్‌ఎస్పి కాలనీ ఎదురుగా 1వ వార్డు, సిద్ధార్థ నగర్ 1వ వీధి, బొజ్జ డెంటల్‌కి వెళ్లే మార్గంలో అస్తవ్యస్త డ్రెయిన్లతో రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. పూడిక తీయకపోవడం వలన, డ్రెయినేజీలో మురుగు నీరు నిల్వ ఉండడం వలన ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది. మురుగు నిల్వ ఉండడం వలన దోమలు చేరి రాత్రి పగలు తేడా లేకుండా వాటి ప్రతాపం చూపుతున్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు సమస్యను ఒకటో వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఆయన స్పందించి డ్రెయిన్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించి మురుగు, వర్షపు నీరు ప్రవహించేలా చేశారు. దీంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ సామినేనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :: ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి- వ్యాపార విభాగం వి -బిజినెస్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్)లతో కలిసి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) ఆధారిత ఆవిష్కరణలు ప్రారంభించినట్లు నిర్వాహకులు యు.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారాల కోసం సహ సృష్టి కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ వి బిజినెస్ ఐఓటి ఇన్నోవేషన్ ల్యాబ్ (ది ల్యాబ్)ను ప్రారంభించినట్లు తెలిపారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఒక కీలకమైన మలుపు వద్ద ఉందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఐఓటి, 5జి వంటివి వ్యాపార సంస్థల వృద్ధి తదుపరి దశను నడిపిస్తాయన్నారు. కనెక్ట్ చేయబడిన వాహనాలు, స్మార్ట్ తయారీ, ఎంటర్‌ప్రైజ్ ఆటోమేషన్‌లో భవిష్యత్తు సిద్ధంగా ఉన్న ఐఓటి పరిష్కారాల అభివృద్ధి, పరీక్షలను నడిపించే భాగస్వామ్య కేంద్రం ఈ ల్యాబ్ అని తెలిపారు. స్టార్టప్‌లు, పరికర తయారీదారులు, ఎంటర్‌ప్రైజ్‌లు బిఎఫ్‌ఎస్‌ఐ, ఐటి/ఐటిఈఎస్, యుటిలిటీస్, లాజిస్టిక్స్, తయారీ, రిటైల్, పాలన, ఆరోగ్య సంరక్షణ, స్మార్ట్ సిటీలలో పరిశ్రమ గ్రేడ్ ఐఓటి వినియోగ కేసులను రూపొందించడానికి, పరీక్షించడానికి, వ్యాప్తి చేయడానికి ఈ ల్యాబ్ సహాయపడుతుందని తెలిపారు.

నీటిలో గల్లంతైన పూజారి మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన పూజారి మృతి చెందిన సంఘటన గంపలగూడెంలో మంగళవారం చోటుచేసుకుంది. గంపలగూడెం హెడ్ కానిస్టేబుల్ ఎం శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దీవి వేణుగోపాలాచార్యులు (55) పూజారిగా పని చేస్తున్నారు. పూజకు వాడిన పూలను తన ఇంటి సమీపంలో ఉన్న అనురాధ ఏటిలో కలిపేందుకు వెళ్లారు. ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో ఆయన భార్య తిరునగరి కరుణశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల గాలింపు చర్యలు చేపట్టారు. కొద్ది సేపటి తరువాత ఏటిలో పూజారి మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గోద్రేజ్ ఆగ్రోవెట్ అవగాహనా ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వ్యవసాయ ఆహార వ్యాపార సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ (ఎంవోఎఫ్పిఐ)తో ఒక నాన్-బైండింగ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని సంస్థ సిఈఓ సునీల్ కటారియా తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. వరల్డ్ ఫుడ్ ఇండియా 2025 సందర్భంగా కుదిరిన ఈ ఒప్పందం ద్వారా రూ.960 కోట్ల పెట్టుబడితో అధునాతన తయారీ యూనిట్లు, ఒక ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కంపెనీ ఆహార శుద్ధి సామర్థ్యాలను మరింత పెంచుకోవడానికి ఒక ముఖ్యమైన అడుగు వేసిందని తెలిపారు. ఆహార శుద్ధి సామర్థ్యాన్ని పెంచడం, వ్యవసాయ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లే అంశాలపై కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రి కిటకిట

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్

దసరా ఉత్సవాలు తుది దశకు చేరుకోవడంతో ఇంద్రకీలాద్రికి యాత్రికులు తరలివస్తున్నారు. తొమ్మిదో రోజు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. ఏపీ ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీహరి జవహర్లాల్ కుటుంబ సభ్యులు, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు కుటుంబ సభ్యులు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రాధాకృష్ణ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి ప్రత్యేక కుంకుమార్చన మండపంలో మంగళవారం జరిగిన చతుర్వేద పారాయణ సభ వీనుల విందుగా సాగింది. బ్రహ్మశ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాటి అధ్యక్షతన జరిగిన పండిత సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 450 మంది వేద పండితులు, వేద విద్యార్థులు హాజరయ్యారు. ఈ

కార్యక్రమంలో ఇఒ శీనానాయక్, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కాణిపాకం దేవస్థానం కార్య నిర్వహణాధికారి పి.కిషోర్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహిషాసురమర్దినిగా దుర్గమ్మ దర్శనమివ్వనున్నారు. దసరా ఉత్సవాలలో తొమ్మిదో రోజు మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయానికి పలు రకాల సేవల రూపేణా రూ. 40 లక్షల 12 వేల 917 రూపాయల ఆదాయం వచ్చిందని దుర్గగుడి ఈవో శీనా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

చతుర్వేద పారాయణ సభ

భవానీలకు ప్రత్యేక క్యూ లైన్లు

భవానీల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. ఈ రెండు ప్రత్యేక క్యూలైన్లలో ఇతర భక్తులు ఉండరని తెలిపారు. గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లతోనూ మాట్లాడామని.. భవాని భక్తులకు సరిహద్దుల వద్ద టెంట్లు వంటి ఏర్పాటు చేయడంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, పాలు, మజ్జిగ, బిస్కెట్లు వంటివి కూడా అందుబాటులో ఉంచాలని కోరినట్లు తెలిపారు. యాత్రికులకు వర్షం వల్ల ఎటువంటి ఇబ్బంది కలగరాదని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దర్శన రహదారులలో వర్షపు నీటి నిల్వలు ఎక్కడున్నా వెంటనే తొలగించాలని ఆదేశించారు.

తెప్పోత్సవానికి సిద్ధమవుతున్న హంస వాహనం

తెప్పోత్సవంపై నీలినీడలు

దసరా ఉత్సవాల ముగింపు రోజున కృష్ణానదిలో అట్టహాసంగా నిర్వహించే ఆదిదంపతుల తెప్పోత్సవంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఎగువ నుంచి సుమారు ఏడు లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతుంది. కష్ణానదికి ఇదే మాదిరిగా వరద ప్రవాహం కొనసాగితే తెప్పోత్సవంనిర్వహణ దాదాపు కష్ట సాధ్యమేనని అధికార యంత్రాంగం భావిస్తుంది. దీంతో కష్ణానదిలో వైభవంగా నిర్వహించే ఆదిదంపతుల జలవిహారం కార్యక్రమం దాదాపుగా రద్దయ్యే అవకాశాలు కానవస్తున్నాయి.

వేమవరంలో దుర్గాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన దుర్గాష్టమి వేడుకలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పూజలు నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులో జానపద ఇంద్రజాల ప్రదర్శనలు, చిత్ర విచిత్ర శక్తి వేషధారణలు, కనక డప్పుల వాయిద్యాలు, మేళతాళాలు, తీన్‌మార్ డప్పులు, చిన్నారుల కోలాట ప్రదర్శన, కేరళ వాయిద్యాలు, గరగ నత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అడుగడుగునా గ్రామాల్లో అమ్మవారి ఊరేగింపుకు బ్రహ్మరథం పట్టారు. అమ్మవారి సన్నిధిలో వేలాది మందికి అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆలయ ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, సాగునీటి డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, చేకూరి జగన్మోహనరావు, తొలి ఆలయ మేనేజర్ జక్కా ధర్మారాయుడు పాల్గొన్నారు. దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని మండంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర బీసీ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య మంగళవారం దర్శించుకున్నారు. ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తలు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. ఆలయ తొలి మేనేజర్ జక్కా ధర్మారాయుడు, సీఐ సోమేశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

అబ్బురపరిచిన ప్రదర్శనలు

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో తొమ్మిదో రోజు తాపేశ్వరానికి చెందిన కె.సత్తిబాబు బృందంచే ప్రదర్శించిన వీర నాట్య ప్రదర్శన సందర్శకులను అబ్బురపరిచింది. ఘంటసాల ప్రభుత్వ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అభినయ ఆర్ట్స్ విజయవాడకు చెందిన చింతా వెంకట సీతారామఆంజనేయులు బృందం కూచిపూడి నృత్యరవళి కన్నుల పండువగా సాగింది. బ్రహ్మాంజలి, గతీశ్వరం, గణనాయక, ఇదిగో బద్రాద్రి, అన్నమయ్య, శ్రీనివాస కళ్యాణం తదితర పాటలకు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విశాఖపట్నం ఎస్ఎస్-ఎస్‌పి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ గురువులు సురభి కందాల శిష్యురాలు విజయవాడకు చెందిన జీ.సాహితి చేసిన పాటల కచేరీ శ్రోతలను అలరించింది. శాంభవి వర్ణం, రాగమాలిక, ఓంనమో నమః శివాయ, మాయాగీత కతి, దుర్గాదేవి జనని గేయాలతో సభను ఆహ్లాదభరితంగా మార్చారు. సంగీత కచేరీ లో మదంగం విమలేశ్వర రావు, వయోలిన్ శ్రీదేవి సహకారాలు అందించారు.

పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ చరిత్రకు అద్భుతమైన గట్టానికి తెరదీసిన వ్యక్తి ఎంపీ కేశినేని శివనాథ్ అని ప్రశంసించారు. దసరా సందర్భంగా మైసూరు, కలకత్తా ఉత్సవాలను చూసేందుకు ప్రజలు దేశం నలుమూలల నుంచి వెళ్తారు. ఇకపై విజయవాడ కూడా ఆ స్థాయిలో ఉత్సవాలకు వేదిక కావాలి అని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో అవసరమన్నారు. చాలా తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ విజయవాడకు ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని విజయవాడ ఉత్సవ్ వంటి వేదికల ద్వారా దేశం మొత్తం ఎదుట ప్రదర్శించాలన్నది తన లక్ష్యమన్నారు. మన నగరం కేవలం వాణిజ్య, వ్యాపార కేంద్రం మాత్రమే కాకుండా, కళలు, సంస్కతి, ఆధ్యాత్మికత కలిసిన కేంద్రమని ప్రతి ఒక్కరికి తెలియాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్లో కెమిలియన్ మ్యూజికల్ షో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. భారతీయ, ఆఫ్రికన్, ఆస్ట్రేలియా సంగీతాలను ఒకే ట్యూన్లో, ముఖ్యంగా మురళీ (వేణువు) గానంతో మేళవించి వినిపించిన తీరు మంత్రముగ్ధుల్ని చేసింది. ఎలాంటి ఎలక్ట్రానిక్ సంగీత పరికరాలు ఉపయోగించకుండా కేవలం వేణువు, డ్రమ్స్‌తో చేసిన మ్యాజికల్ మ్యూజిక్ ప్రదర్శన ఎంతగానో అబ్బురపరిచింది.

4న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని శ్రీధన్వంతరి ఆయుర్వేద నిలయంలో అక్టోబర్ 4న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ పేరూరి ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఆయుర్వేదిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఆయుర్వేద వైద్యులు డాక్టర్ బాడిశ విద్యాసాగర్ కన్ను, ముక్కు, చెవి, గొంతు, పక్షవాతం, షుగర్, బిపి, థైరాయిడ్, కీళ్లవాతం, ఆమవాతం, మోకాళ్ళ నొప్పులు, ఫైల్స్, స్త్రీల సమస్యలు, లైంగిక సమస్యలు, చర్మవ్యాధులతో బాధపడుతున్న రోగులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేస్తారని ఆంజనేయులు తెలిపారు. వివరాలకు 9704713929 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- నందిగామ : దసరా, దీపావళి సందర్భంగా నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ఖాసిం అండ్ ఖాసిం వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం ఆకుల నాగ సాయి మణికంఠ అన్నదానం నిర్వహించారు. నందిగామ ప్రజాశక్తి విలేకరి, ఎపి జర్నలిస్టు ఫెడరేషన్ సంఘం నాయకులు ఆకుల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కె.లక్ష్మీకుమారి-ప్రభాకర్ దంపతుల సౌజన్యంతో వృద్ధులకు, వితంతువులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు హసీనా బేగం, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

రాఘవాపురంలో శరన్నవరాత్రులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం రాఘవాపురంలో నవరాత్రుల సందర్భంగా సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద వైసిపి రెడ్డిగూడెం మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శులు చాట్ల రాబర్ట్, కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, మైలవరం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసే ప్రభాకర్ రెడ్డి, రెడ్డిగూడెం మండల యువజన విభాగం అధ్యక్షులు గుంటక వంశీకృష్ణారెడ్డి, రెడ్డిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు పైడిమర్ల శ్రీనివాస రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ అలవాల శ్రీనివాస రెడ్డి, శనగల గోపి రెడ్డి , భీమవరపు నితిన్ రెడ్డి, పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహారం అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: వరద కారణంగా ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఎంపిపి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, టీడీపీ నాయకులు మైల సైదులు పాల్గొని బాధితులకు భోజనం అందించారు.

వైసిపి ఆధ్వర్యంలో..

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణానదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీటితో స్థానిక ఇబ్రహీంపట్నం(ఫెర్రీ) వద్ద వదర బాధితులకు మంగళవారం మధ్యాహ్నం మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో భోజన ఏర్పాటు చేశారు. వరద ప్రభావిత ప్రాంతంలోని, భాదితులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలి

ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో డీఎస్సీ-2025లో ఉపాధ్యాయులుగా, భాషా పండితులుగా, ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన 75 మంది ఉపాధ్యాయులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా సన్మానించారు. మంగళవారం తన నివాసంలో ఎమ్మెల్యే రాజగోపాల్ దంపతులు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి మండల విద్యాశాఖ అధికారులు ఎల్ చిట్టిబాబు, ఎల్ నాగరాజు, ఉపాధ్యాయులు ఎం కష్ణయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి

వత్సవాయి మండలంలోని దేశ పాలెం గ్రామంలో ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా అందించాలన్న సంకల్పంతో అన్నపాక హరీష్ ఏర్పాటు చేసిన ఆధార్ సర్వీస్ సెంటర్‌ను ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే.మధు మంగళవారం ప్రారంభించారు. ఈ కేంద్రం ప్రారంభంతో వత్సవాయి మండల గ్రామీణ ప్రజలు ఇకపై ఆధార్ నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, మొబైల్ నంబర్ అప్‌డేట్‌లు, బయోమెట్రిక్ వివరాల సవరణలు వంటి అవసరాల కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వత్సవాయిలోనే ఉపయోగించుకోవచ్చు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. ఇంతవరకు ఆధార్‌కు సంబంధించిన పనుల కోసం పట్టణాలకు వెళ్ళి సమయం, డబ్బు వృథా చేసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు వత్సవాయిలోనే ఆధార్ సేవలు ఉన్నాయని తెలిపారు. హరీష్ మాట్లాడుతూ వత్సవాయి ప్రజలకు సమయానుకూలంగా సేవలందిస్తానని తెలిపారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - తిరువూరు

చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతైన సంఘటన తిరువూరులో చోటు చేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డు సుగాలి కాలనీకి చెందిన భూక్యా నాగరాజు(50) కట్టలేరు వాగులో చేపల పట్టేందుకు సోమవారం సాయంత్రం వెళ్ళాడు. రాత్రైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సత్య నారాయణ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. స్థానికులతో కలిసి మంగళవారం వాగులో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

పెనుగంచిప్రోలులో అన్నదానం

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో వడ్డెరపల్లె కేజీఎస్ యూత్ ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రుల పందిరి వద్ద అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సుమారు పదివేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కాగా సోమవారం ఉదయం అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నవరాత్రులను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఎస్ఐ గార్లపాటికి సత్కారం

ప్రజాశక్తి -తిరువూరు : దీర్ఘకాలంగా పోలీస్ సేవలను సమర్ధవంతంగా నిర్వర్తించి మంగళవారం పదవీ విరమణ చేసిన తిరువూరు సెక్టార్-2 ఎస్ఐ గార్లపాటి వెంకటేశ్వరరావు దంప తులను సెక్టార్-1 ఎస్ఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బందితో కలిసి స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. 35 ఏళ్లుగా తిరువూరులోనే ఇంటిలిజెన్సీ (ఐడి పార్టీ) విభాగంలో కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌గా ఎఎస్ఐగా చివరిలో ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొంది ఐదు నెలల నుండి తిరువూరు సెక్టార్-2 ఎస్ఐగా సోమవారం వరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్ష ణతో, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కషి చేశారని సిబ్బంది కొనియాడారు.

సెక్యూరిటీ గార్డులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ

దసరా, దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పారిశుధ్య సెక్యూరిటీ కార్మికులకు పది కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. నవాబు పేట వాస్తవ్యులు పోలిశెట్టి సుధాకర్ జ్ఞాపకార్థం ఆయన భార్య పద్మావతి, కుమారులు వెంకటరావు, ఉపేంద్ర, సురేష్ సహకారంతో హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో 32 మందికి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కపిలవాయి గంగాధర్, కందుకూరి మహేష్, చవట గోపాల్, సముద్రాల రమేష్ ,కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అపహరణ

ప్రజాశక్తి-వత్సవాయి

మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ నిల్చున్న వ్యక్తి నుంచి ఫోను అపహరించిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో మంగళవారం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు వత్సవాయికి చెందిన దుగ్గి బాబీ గాంధీ పార్క్ సెంటర్లో నిల్చుని ఫోన్ మాట్లాడుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బైకు నుండి జారి కింద పడిపోయినట్లు నటిస్తూ బాబి వద్ద ఫోనును అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ముక్త్యాలలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలో శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదో రోజు మంగళవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ ఏర్పాట్లను దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వి.లక్ష్మణా ఇందిరాదత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు పర్యవేక్షించారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

ప్రజాశక్తి-వత్సవాయి : కుక్కల దాడిలో బాలుడు గాయపడిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో మంగళవారం చోటుచేసుకుంది. గాంధీ సెంటర్లో నివాసం ఉండే షేక్ ఖాసీం అనే బాలుడు తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. స్థానికులు వెంటనే స్పందించి కుక్కలను పారద్రోలడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన బాలుడిని కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

జ్వరంతో మహిళ మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : జ్వరంతో బాధపడుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గుమ్మడిదూరు గ్రామానికి చెందిన నరసింహాశెట్టి పద్మావతి(37) గత నాలుగు రోజులుగా టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ స్థానిక ఆర్ఎంపి వద్ద చికిత్స పొందుతుంది. ప్లేట్లెట్స్ తగ్గడం వల్ల పరిస్థితి విషమించడంతో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలికి భర్త ఐదేళ్ల క్రితం చనిపోయారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వైసిపి నాయకులు కోటేశ్వరరావుకు పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: వైసిపి నాయకులు కోమటి కోటేశ్వరరావును కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు మంగళవారం పరామర్శించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాసు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్నాడని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు పోస్టులు పెడుతున్నారని మైలవరం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వైసీపీ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేయడంతో కోటేశ్వరరావును విడుదల చేసినట్లు తెలిపారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేముల కొండ సుబ్బారావు, బత్తుల రాజేష్ పాల్గొన్నారు.

వరద ఉధృతితో లోతట్టు గ్రామాల్లో ఆందోళన

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణా నదికి వరద రోజురోజుకు ఉధతం కావడంతో దివిసీమలోని నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే మెట్ట భూముల్లోని పంటలు వరద నీటిలో మునిగి పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశిస్తే గ్రామాలు వదిలి పునరావాస కేంద్రాలకి తరలిపోవాల్సి వస్తుందని బాధ వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పులిగడ్డ ఆక్విడేట్ వద్ద 19.6 అడుగుల మేర వరద ప్రవాహం కొనసాగుతోంది. పులిగడ్డ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం రేగులంక గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించడంతో గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఈవో అనిత ఆ గ్రామాల్లో పర్యటించి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పులిగడ్డ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలి రావలసిందిగా కోరుతున్నారు. కాగా పాత ఎడ్ల లంకలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ఆర్డీవో కే స్వాతి పర్యటించారు. కోతకు గురవుతున్న ప్రాంతంలో కొట్టుకుపోయిన నివాసాలను పరిశీలించారు. అనంతరం నదిలో ఇల్లు కొట్టుకుపోయిన వారి తో మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేస్తామని గ్రామాల్లోనే స్థలాలు ఇస్తామని చెప్పడంతో గ్రామస్తులు నిరాకరించారు. నదీ ప్రవాహం తీవ్రంగా ఉందని గ్రామం పూర్తిగా

ప్రజలతో మాట్లాడుతున్న జెసి నవీన్

కనుమరుగవుతుందని గ్రామంలో నివాసాలు ఇచ్చిన ఉపయోగముండదని గ్రామస్తులు జెసికి తెలిపారు. ప్రభుత్వం గ్రామస్తులు అందరికీ అండగా ఉంటుందని పూర్తిస్థాయిలో గ్రామానికి రక్షణ కల్పిస్తుందని ఇప్పటివరకు నివాసాలు కోల్పోయిన వారికి తాత్కాలికంగా గ్రామంలో వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని జెసి హామీ ఇచ్చారు. గ్రామాల పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతానని గ్రామస్తుల సమస్యలను వివరించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రవితేజ, అవనిగడ్డ తాసిల్దార్ కే.నాగమల్లేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : గౌతమ్

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణా నదికి వరద తీవ్రత పెరుగుతున్నందున ముప్పు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ యువనేత బడే గౌతం సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరద విపత్తు బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే పునరావాస కేంద్రాలలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందజేసే సహాయాన్ని పరిశుభ్రత పాటిస్తూ ప్రభుత్వానికి సహకరించి తమను తాము రక్షించుకోవాలని కోరారు. సురక్షితమైన మంచినీరు ఆహారం తీసుకుంటూ పశువుల విషయంలో కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ స్వయంగా వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలన చేయాలని కరకట్టు బలహీనంగా ఉన్నచోట పటిష్టత కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ప్రజలకు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యేకు గౌతం విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణా నది వరదల కారణంగా పాత ఎడ్ల లంక గ్రామంలో కోతకు గురై ఇళ్లు కోల్పోయిన వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం పాత ఎడ్లలంక గ్రామంలో రమేష్‌బాబు వైసిపి నాయకులతో కలిసి పర్యటించారు. కృష్ణా నది వరద కారణంగా కోతకు గురవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి నదిలో ఇల్లు పడిపోయిన బాధితులను పరామర్శించారు. తమకు సురక్షిత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇచ్చేలా చూడాలని గ్రామస్తులు రమేష్ బాబును కోరారు. ఇప్పటికే ఇల్లు కోల్పోయామని వరద సమయంలో జీవనోపాధి కాడ ఉండటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నది అంచున ఇల్లు ఉన్నవాళ్లు రాత్రిపూట బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ నలుకుర్తి రమేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం

ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) వైద్యుల సమ్మె మరింత ఉధతం చేస్తామని ఏపీ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పి.దీప్తి తెలిపారు. ఇన్సర్వీస్ పీజీ కోటా కుదింపుతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం జిల్లాలోని పీహెచ్సీలలో వైద్య సేవలను వైద్యులు బహిష్కరించారు. స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ. వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ గురువారం ఛలో విజయవాడకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. శుక్రవారం నుంచి ఆమరణ దీక్షలకు దిగుతామన్నారు. వైద్యులు 20 శాతం పీజీ ఇన్సర్వీస్ కోటా అన్ని క్లినికల్ స్పెషాలిటీలకూ వర్తించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నందుకు ప్రత్యేక అలవెన్స్, పదోన్నతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పలువురు పిహెచ్సి వైద్యులు మాట్లాడుతూ గతంలో క్లినికల్ విభాగంలో 30 శాతం, నాన్ క్లినికల్లో 50 శాతం ఇన్సర్వీస్ కోటా ఉండేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం గత ఏడాది క్లినికల్ కోర్సుల్లో 15 శాతం, నాన్ క్లినికల్లో 30 శాతానికి తగ్గించిందని తెలిపారు. గతేడాది వైద్యుల ఆందోళనల తర్వాత క్లినికల్

కోర్సుల్లో 20 శాతం వరకు పెంచి, ఈ విద్యా సంవత్సరానికి మళ్లీ కోటాను 15 శాతానికి తగ్గించడంతో సమ్మె ఉధతం చేస్తున్నామన్నారు. ఈ ఉద్యమానికి ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటించిందని సమ్మెను జటిలం చేయకుండా ప్రభుత్వం వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపిలేశ్వరం పీహెచ్సీ డాక్టర్ ఎం. బాలాజీ, అవనిగడ్డ పిపి యూనిట్ డాక్టర్ మహేష్, రామాపురం పీహెచ్సీ డాక్టర్ స్ఫూర్తి, పెనమలూరు పీహెచ్సీడాక్టర్ రాజా, ఉప్పులూరు పీహెచ్సీ డాక్టర్ చంద్రిక, పెడన పీహెచ్సీ డాక్టర్ పర్వేజ్, డిఎంహెచ్ఓ కార్యాలయం డాక్టర్లు అరుణ్ కుమార్, నీరిక్షణ, మోటూరు పీహెచ్సీ డాక్టర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు ఆన్లైన్ దరఖాస్తులు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కె.వి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. డిసెంబర్ 7న జరగనున్న పరీక్షకు దరఖాస్తు నమోదు గడువు అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష రుసుము చెల్లించడానికి చివరి తేదీ అక్టోబర్ 16 కాగా, ప్రింటెడ్ నామినల్ రోల్‌తో పాటు ఒరిజినల్ ఎస్‌బీఐ కలెక్ట్ రశీదును జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో సమర్పించడానికి అక్టోబర్ 18 వరకు అవకాశం కల్పించామన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఎటువంటి ధ్రువపత్రాలు అవసరం లేదని, అయితే పరీక్ష రాసే సమయానికి అన్ని సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

అదుపులోకి అతిసార

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో పలు ప్రాంతాలలో గత వారం రోజులుగా ప్రజలను బెంబేలెత్తించిన అతిసార కేసులు ఎట్టకేలకు అదుపులోకి వచ్చాయి ఈ మేరకు వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అందజేసిన సమాచారం మేరకు గత రెండు రోజుల నుండి కొత్తగా ఎవరు డయేరియా సోకిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా 7, 8 వార్డులలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇందులో కోడూరు మోపిదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు విరోచనాలు కేసులు గుర్తించి వారికి చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహుల్ ప్రభాకర్ ఆదేశాల మేరకు సూపర్వైజర్ కి తారక రామారావు పర్యవేక్షించారు అదేవిధంగా ఏడవ వార్డు బాలికల ఉన్నత పాఠశాలలో పాత ఎడ్ల లంక వరద బాధితుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస శిబిరంలో కూడా వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఎనిమిదో వార్డులో వైద్య శిబిరం కొనసాగుతుంది. అదేవిధంగా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా అమరగడ్డ ఐదో సచివాలయం పరిధిలోని మండలిపురం రాజశేఖర్ నగరంలో మంగళవారం ఉదయం పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో శానిటేషన్ చర్యలు చేపట్టారు. వేకనూరు ప్రాథమిక

బ్లీచింగ్ చల్లుతున్న పారిశుధ్య సిబ్బంది

ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాహుల్ ప్రభాకర్ డాక్టర్ అవినాష్ డాక్టర్ రియాజ్ తమ సిబ్బందితో నివారణ చర్యలు చేపట్టడంతో వెంటనే డయేరియా అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే నీటి నాణ్యతకు సంబంధించి తాగునీరు శాంపుల్స్ ల్యాబ్ కు పంపినందున వాటి ఫలితాలు రావాల్సి ఉంది. అప్పటివరకు తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించొద్దు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ మంగళవారం మచిలీపట్నం లక్ష్మీ టాకీస్ సెంటర్లో వైఎస్ఆర్సిపి ఎస్ సి సెల్ విభాగం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్ట జాన్ విక్టర్, గుడివాడ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవాడ అశోక్, పామర్రు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొడాలి సురేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ స్పోక్ పర్సన్ మండ కిరణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ నడకుదురు రాజేంద్ర, స్టేట్ జాయింట్ సెక్రెటరీ గాడెల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి డిఎస్‌సి అభ్యర్థులకు శిక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించి మెగా డీఎస్సీలో ఎంపికైన మొత్తం 1203 మంది అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 3 నుంచి 10 వరకు నిర్వహించబడనుందనిజిల్లా విద్యాశాఖాధికారి పివిజే. రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. కేంద్రాల వారీగా స్కూల్ అసిస్టెంట్లు (తెలుగు, హిందీ, ఆంగ్లం, సంస్కృతం, ఉర్దూ, బయోసైన్స్, గణితం, ఫిజికల్ సైన్స్), ఎస్జీటీ (ఉర్దూ) విభాగాల్లో ఎంపికైన 945 మంది అభ్యర్థులకు శిక్షణ కృష్ణా జిల్లా పామర్రులోని ప్రగతి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్లలో ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే స్కూల్ అసిస్టెంట్లు (సామాజికం, ఫిజికల్ ఎడ్యుకేషన్) విభాగాల్లో ఎంపికైన 258 మంది అభ్యర్థులకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలంలోని వాహిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్రంగా నిర్ణయించబడిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఎనిమిది రోజులపాటు కొనసాగుతుందని, శిక్షణ పూర్తయిన అనంతరం మాత్రమే నియామక ఉత్తర్వులు జారీ చేయబడతాయన్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు అవసరమైన వ్యక్తిగత సామాగ్రి, దుప్పట్లు, జాగింగ్ షఉస్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు తెచ్చుకోవాలన్నారు. అలాగే ఫార్మల్ డ్రస్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని, ఆరోగ్య సమస్యలకు కావలసిన మందులు తెచ్చుకోవాలని రామారావు సూచించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడలో భారతరత్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక నెహ్రూచౌక్‌లో డా।బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రపంచంలో అంబేద్కర్ అనేది పేరు కాదని ఒక బ్రాండ్ అన్నారు. ప్రధాని నుండి సామాన్యుడి వరకు ప్రపంచ వ్యాప్తంగా అణిచివేతకు, అసమానతకు గురైన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ పేరే గుర్తుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కర్ణాటక ఎస్‌పి జక్కా కిషోర్‌బాబు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్మాకరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, అధిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: హత్యాయత్నం కేసులో కేంద్రీయ విద్యాలయం బైపాస్ రోడ్డు దగ్గర నిందితులను అరెస్ట్ చేసినట్లు చిలకలపూడి సీఐ ఎస్.కె అబ్దుల్ నబీ మంగళవారం తెలిపారు. కేసులో కొంతమంది పాత గంజాయి నేరస్థులు ఉండగా, వారికి సహకరించిన వారిలో ఇద్దరు విద్యార్థులు కూడా ఉన్నారన్నారు. నిందితులను స్థానిక జ్యుడీషియల్ కోర్టు ఎదుట హాజరు పరచగా వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపడం జరిగినదన్నారు. ఈ కేసులో శాల సుబ్రమణ్యం, నికిల్, దయానంద స్వామి, శశిధర్ నిందితులుగా ఉన్నారని తెలిపారు.

గాంధీ హిల్ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడకు మణిహారమైన గాంధీ హిల్ మరింత ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంటోంది. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, విఎంసి కమిషనర్ ధ్యాన్‌చంద్‌లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ గాంధీ హిల్‌పై జరుగుతున్న అభివద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. కొండపైకి వెళ్లే రోడ్ విస్తరణ, లిఫ్ట్ నిర్మాణం, రైల్వే ట్రాక్ అభివృద్ధి, పార్క్ సౌకర్యాలు వంటి పనుల పురోగతిని ఎంపి స్వయంగా సమీక్షించారు. గాంధీ హిల్ కేవలం పర్యాటక స్థలం మాత్రమే కాకుండా సాంస్కృతిక కార్యకలాపాలకు వేదికగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. గాంధీ హిల్ అభివృద్ధి పనులు విజయవాడ గౌరవానికి ప్రతీకగా ఉండాలని తెలిపారు.

కాంతారా-2 చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ విజయవాడలో దసరా ఉత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. ఈ ఏడాది దసరా ఉత్సవాలతో పాటు విజయవాడ ఉత్సవ్ ప్రోగ్రామ్స్ నగర వాసులతోపాటు యాత్రికులను అలరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ సారధ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ విజయవాడ ఉత్సవ్ నగరంలోని గొల్లపూడి జక్కంపూడి రోడ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మంగళవారం రాత్రి కాంతారా- 2 చిత్ర బృందం సందడి చేసింది. విజయదశమి రోజున కాంతారా - 2 మూవీ విడుదల నేపథ్యంలో ఆ చిత్రం విజయవంతం కాంక్షిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో విజయవాడ దసరా ఉత్సవాలలో పాల్గొన్న కాంతారా - 2 మూవీ హీరో రిషబ్ శెట్టి, హీరోయిన్ రుక్మిణి వసంత్, రిషబ్ శెట్టి సతీమణి ప్రగతి శెట్టి, చలువే గౌడ గొల్లపూడి ఎగ్జిబిషన్‌లో హల్ చల్ చేశారు. కాంతారాను విజయవంతం చేసిన మాదిరిగానే ఆ సినిమాకి సీక్వెల్‌గా వస్తున్న కాంతారా-2ను సూపర్ హిట్ చేయాలని ఆ మూవీ డైరెక్టర్ అండ్ హీరో రిషబ్ శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా ఎగ్జిబిషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- శాప్ వైస్ చైర్మన్ భరణి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోందని శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణి పేర్కొన్నారు. స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన పోటీలకు మంగళవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఎంతో క్రీడాకారులు పాల్గొని.. వారి ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పోటీల్లో తలపడి పతకాలు సాధించి వారి రాష్ట్రాల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేస్తున్నారని తెలిపారు. గౌరవ అతిథి మెప్మా డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ నగరంలో ఓ వైపు దసరా ఉత్సవాలు జరుగుతుండగా.. మరో వైపు సిద్ధార్థ ప్రాంగణంలో జాతీయ స్థాయి యోగాసన పోటీలతో నగరానికి మరింత రెట్టింపు కళ వచ్చిందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సత్యసాయి ధ్యానమండలి వ్యవస్థాపకుడు బిక్షమయ్య మాట్లాడుతూ యోగాంధ్రలోని ప్రతి కుటుంబ సభ్యులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యోగాలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్, అధ్యక్షురాలు ఎ.రాధిక, ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు కొంగర సాయి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన పోటీల్లో విజేతలకు పతకాలు అందజేశారు.

విజేతల వివరాలు..: సీనియర్ పురుషులు ట్విస్టింగ్ బాడీ వ్యక్తిగత విభాగలో ఇంద్రజీత్ (ఏఐపీఎస్సీబీ), రాజేష్‌కుమార్ సోని (మధ్యప్రదేశ్), దిలీప్‌కుమార్ (బీహార్), జూనియర్ పురుషుల హ్యాండ్ బ్యాలెన్స్ వ్యక్తిగత విభాగంలో ఆయుష్ భౌమిక్ (పశ్చిమ బెంగాల్), రితిక్ బిష్ణోయ్ (రాజస్థాన్), బి.మనోజ్ (తమిళనాడు), బ్యాక్ బెండ్ వ్యక్తిగత విభాగంలో రాజ్ రాజోల్ (మధ్యప్రదేశ్), సౌనవ హజ్రా (సీఎస్ఎసీసీఈ), చందన్ శర్మ (బీహార్), జూనియర్ మహిళల బ్యాక్ బెండ్ వ్యక్తిగత విభాగంలో అనిక రాణా (ఉత్తరప్రదేశ్), ఎస్.హేమమాలిని (తమిళనాడు), అమత సర్గులె (మహారాష్ట్ర), ఆర్టిస్టిక్ వ్యక్తిగత విభాగంలో రుద్రాక్షి భావె, రియా (మహారాష్ట్ర), రీత్ శ్రీవత్సవ్ (ఢిల్లీ)లు వరుసగా ఒక్కో విభాగంలో పసిడి, రజత, కాంస్య పతకాలు గెలుపొందారు.

టేబుల్ టెన్నిస్ టోర్నీలో పతకాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ డీఎమ్డ్ యూనివర్సిటీలోని వైవి రావు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సెప్టెంబర్ 29న జరిగిన యుటిటి ఎపి స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో దామున్ టీటీ అకాడమీ క్రీడాకారులు పలు పతకాలు సాధించినట్లు అకాడమీ కోచ్ వై.దామోదర్ రెడ్డి తెలిపారు. బాలుర అండర్ 15 విభాగంలో జి.లోహిత్ స్వర్ణ పతకం, బాలికల అండర్ 11 విభాగంలో జి.మహి మన్విక స్వర్ణ పతకం, జి.మిషిక కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. వీరు పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా విజేతలను కృష్ణా జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇ.రామిరెడ్డి, వి.భార్గవి, విఎంసి స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఎ.శ్రీధర్, శిక్షకులు స్వపన్ గంగోపాధ్యాయ, తదితరులు అభినందనలు తెలిపారు.

ఆటోమొబైల్ రంగంలో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఆటోనగర్‌లోని టాటా సర్వీస్ సెంటర్, హ్యుందాయ్ సేల్స్, సర్వీస్ షోరూమ్‌లలో పరిశ్రమ ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణలో విద్యార్థులు ఆటోమొబైల్ పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకుని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణను ఉపాధ్యాయుడు గుడివాడ భానుతేజ పర్యవేక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.వాణి, ఎన్టీఆర్ జిల్లా వృత్తి సమన్వయాధికారి వెంకట్ మంగళవారం శిక్షణా కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన టాటా సర్వీస్ మేనేజర్ కల్యాణ్, హ్యుందాయ్ మేనేజర్ చందులకు ధన్యవాదాలు తెలిపారు.

గాంధీ జయంతి రోజున కబేళాకు సెలవు

ప్రజాశక్తి-విజయవాడ : గాంధీజి జయంతి పురస్కరించుకొని అక్టోబర్ 2న విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఉత్తర్వుల మేరకు నగరంలో ఉన్న కబేళాకు సెలవు ప్రకటించారు. నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు తెరుచుటకు అనుమతి లేదు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించినా, షాపులను తెరిచినా మటన్, చికెన్, చేపలను అమ్మినా చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆదేశించారు. మటన్, చికెన్, చేపలు హెూల్ సేల్, రిటైల్ వ్యాపారస్తులు అన్ని షాపులు మూసివేయాలని పేర్కొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.